# బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి





వేములవాడ: ఎచల్మెడ కు మద్దతుగా నినాదాలు చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు, చల్మెడ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ బాబా

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు**
- **కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తి**

వేములవాడ, నవంబర్ 27: బీఆర్ఎస్‌తో సమగ్రాభివృద్ధి సాధ్యమని వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని లాలపల్లి రహదారి శ్రీ బద్ది పోచమ్మ ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్దమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయడానికి ముదిరాజ్ కులస్తులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా చల్మెడకు వారు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం చల్మెడను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామాల లక్ష్మీరాజం, రామతీర్థపు రాజు, గజానందరావు, సంఘం అధ్యక్షుడు లక్ష్మీరాజం, ఉపాధ్యక్షుడు పండుగ రాజు, గౌరవాధ్యక్షుడు రాములు, కార్యవర్గ సభ్యులు కర్ల శేఖర్, జలపతి, దేవయ్య, రాజయ్య, కనకయ్య, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, ఈగ సురేశ్ ఉన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మైనార్టీ నాయకులు

వేములవాడ పట్టణ బీజేపీ సీనియర్ నాయకుడు, మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ బాబా బీజేపీని వీడి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో పార్టీలో చేరిన బాబాకు లక్ష్మీ నరసింహారావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితుడినై, బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరానని చెప్పారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చల్మెడ గెలుపునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ బాబా రాకను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, ఎన్నికల్లో కారు గుర్తు గెలుపుకు కృషి చేయాలని కోరారు. గెలిచిన వెంటనే ముస్లిం మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, నాయకులు అక్రమ్, షకీల్ జానీ, షాహిద్ పాషా, మధు, సంధాని ఉన్నారు.

### చల్మెడకు మద్దతుగా ప్రచారం

వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా వేములవాడలో నాయకులు ప్రచారం నిర్వహించారు. కోరుట్ల బస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ మీదుగా బద్ది పోచమ్మ ఆలయం వరకు రహదారి వెంట ఉన్న దుకాణాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని యజమానులను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి పట్టణాధ్యక్షుడు లైశెట్టి మల్లేశం, కౌన్సిలర్లు మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేశ్, కోఆప్షన్ సభ్యులు కట్కం శ్రీనివాస్, బాబున్, డివిజన్ అటో అధ్యక్షుడు దేవరాజు, నాయకులు రామతీర్థపు రాజు, కందుల క్రాంతికుమార్, నామాల లక్ష్మీరాజం, సుధాకర్, గోపు బాలరాజు, మల్లేశం, సలీమ్, అంజాద్ పాషా, అక్రమ్ పాషా ఉన్నారు.





వేములవాడ: కోరుట్ల బస్టాండ్ రహదారి దుకాణాల్లో ప్రచారం చేస్తున్న నాయకులు

### చల్మెడను గెలిపించాలి

కోనరావుపేట, నవంబర్ 27: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును వేములవాడ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సతీమణి సునీల కోరారు. సోమవారం స్వగ్రామమైన మల్కపేటలో ఇంటింటా తిరుగుతూ మహిళలకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ సర్పంచ్ ఆరె లత, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు చీటి సంధ్య, ఉపసర్పంచ్ అంజయ్యగౌడ్, గ్రామాధ్యక్షుడు ఉత్తేమ్ శ్రీనివాస్, నేత ఆరె మహేందర్ తపాల్గొన్నారు. అలాగే కొండాపూర్‌లో స్థానిక నేతలు చల్మెడకు మద్దతుగా ఓటును అభ్యర్థించారు. నిజామాబాద్ లో మాజీ మావోయిస్టు, బీఆర్ఎస్ నాయకురాలు నేరెళ్ల జ్యోతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ నేతలు గున్నాల లక్ష్మణ్, మెరుగు లక్ష్మణ్ ఉన్నారు.

### బీఆర్ఎస్‌కు జై కొట్టిన ఓటర్లు

కోనరావుపేట మండలంలో పర్యటించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు ఓటర్ల నుంచి అనుహ్య స్పందన లభించింది. కారు గుర్తుకే ఓటు వేస్తామని బహిరంగంగానే వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశమై ఎన్నికల పోల్ మేనేజ్‌మెంట్, పార్టీపై ఉన్న ప్రస్తుత స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. చల్మెడ భారీ మెజార్టీతో గెలవడం తథ్యమని చెప్పారు.





కోనరావుపేట: మల్కపేటలో బొట్టుపెట్టి ఓటు అభ్యర్థిస్తున్న చల్మెడ సతీమణి సునీల, కొండాపూర్‌లో చల్మెడకు మద్దతుగా ఓటును అభ్యర్థిస్తున్న నేతలు

## రాజన్న ఆలయానికి కార్తీకశోభ



ఆలయం ముందు భాగంలో నేతివత్తులు వెలిగిస్తున్న భక్తులు

వేములవాడ టౌన్, నవంబర్ 27: కార్తీకపౌర్ణమి సందర్భంగా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయం సోమవారం కార్తీక శోభను సంతరించుకుంది. భక్తులు వెలిగించుకున్న నేతిదీపాలతో రాజన్న క్షేత్రం దేదీప్యమానంగా వెలిగిపోయింది. ఆదివారం అర్ధరాత్రి నుంచే భక్తులు స్వామివారి దర్శనంకోసం క్యూలో బారులు తీరారు. ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు రూ. 24 లక్షల ఆదాయం సమకూరిందని, రాజన్నను 50 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ ఈవో కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భీమేశ్వరాలయం, బద్దిపోచమ్మ, నగరేశ్వరాలయం, కేదారేశ్వరాలయాల్లో భక్తులు అభిషేకపూజలు నిర్వహించారు. పట్టణంలోని అన్ని శివాలయాలవద్ద భక్తులు బారులుతీరారు.

### రాజన్నను దర్శించుకున్న హైకోర్టు జస్టిస్

వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం హైకోర్టు జస్టిస్ కే సుజన కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అద్దాల మండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ ఈవో కృష్ణప్రసాద్ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

### రాజన్నను దర్శించుకున్న ప్రముఖులు

కార్తీకపౌర్ణమి సందర్భంగా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాజన్నను దర్శించుకున్న వారిలో జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాజీవ్‌రంజన్ మీనా, బసవ రాజేంద్ర, వివేక్‌నంద్‌సింగ్ ఉన్నారు. ఆలయంలో వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగిరెడ్డిమండపంలో అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ పర్యవేక్షకుడు తిరుపతిరావు వారికి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## కమనీయం వేంకటేశ్వరుని కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

చందుర్తి, నవంబర్ 27: కార్తీక పౌర్ణమి సందర్భంగా వేంకటేశ్వరుని కల్యాణం కనుల పండువగా సాగింది. సోమవారం మండలంలోని చందుర్తి– రామన్నపేట మధ్యలో గల వేంకటేశ్వరుడి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణం, హోమం నిర్వహించారు. పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా నిర్వాహకులు అన్నదానం చేశారు ఇక్కడ ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్ దమ్మ ఆనందం, ఏఎంసీ డైరెక్టర్లు సిరికొండ మల్లయ్య, పోతరాజు నగేశ్, నాయకులు ఈశ్వర్, నారాయణ ఉన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు



వేములవాడలో సమావేశానికి హాజరైన కేంద్రసాయుధ బలగాలు

- **ఎస్పీ అఖిల్ మహాజన్**

వేములవాడ, నవంబర్ 27: వేములవాడ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా కేంద్ర సాయుధ బలగాలు జిల్లాకు వచ్చాయని తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేయాలని సూచించారు. సమసామత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రత భావాన్ని కల్పించామని తెలిపారు. వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషన్ వివరాలు చెక్‌పోస్టులు, జిల్లా భౌగోళిక పరిస్థితులను బీఎస్ఎఫ్ అధికారులకు వివరించారు. సమావేశంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కరుణాకర్, ఎస్ఐ రమేశ్, బీఎస్ఎఫ్ కమాండెంట్ తదితరులు ఉన్నారు.



కేంద్రసాయుధ బలగాల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్